# నెల్లూరులో ఘనంగా 'షహీద్ దివస్' పాదయాత్ర
## అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న యువత







నెల్లూరు పెన్ పవర్ మార్చి 23. భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలిదానాలను పురస్కరించుకుని సోమవారం నెల్లూరు నగరంలో 'మేరా యువ భారత్' (మై భారత్ ) ఆధ్వర్యంలో 'షహీద్ దివస్' పాదయాత్రను అత్యంత ఘనంగా నిర్వహించారు. నగరంలోని వి.ఆర్.సి ( వి ఆర్ సి ) సెంటర్ నుండి గాంధీబొమ్మ సెంటర్ వరకు ఈ యాత్ర ఉత్సాహభరితంగా సాగింది.కేవలం పాదయాత్రకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతను చాటుతూ తొలుత వి.ఆర్.సి మైదాన ప్రాంగణంలో పేరుకుపోయిన వ్యర్థాలను వాలంటీర్లు తొలగించారు. 'పరిశుభ్రతే సేవ' అనే నినాదంతో ప్రాంగణాన్ని శుభ్రం చేసిన అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. "దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని నేటి యువత గుండెల్లో నింపుకోవాలి. క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన యువతతోనే నవ భారత్ నిర్మాణం సాధ్యమవుతుంది. మేరా యువ భారత్ వేదిక ద్వారా యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. అనంతరం సెట్నెల్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. యువత తమ శక్తిని దేశాభివృద్ధికి మళ్లించాలి. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. నేటి కార్యక్రమంలో విద్యార్థులు చూపిన ఉత్సాహం అభినందనీయం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి యువత, కేసిడిసి కళాశాల, రావుస్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు మరియు మై భారత్ మై భారత్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమరవీరుల నినాదాలతో నెల్లూరు పురవీధులు మారుమోగాయి.

# పెన్ పవర్
## రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# గండికోట కు ఉగాది ప్రతిభా పురస్కారం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మర్చి 23. జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శతక పద్య పోటీల నిర్వహణ, అక్షర చైతన్యంపై అవగాహన, విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేస్తూ విద్య, సాహిత్య, సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న బుచ్చిరెడ్డి పాలెం రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ఉగాది ప్రతిభా పురస్కారం అందుకున్నారు. నెల్లూరు పురమందిరంలో ఆదివారం రాత్రి ఉగాది కార్యక్రమంలో లలిత భరద్వాజ పీఠాధిపతులు రామాయణం మహేష్ స్వామి, వైద్యులు లలితా షిర్డిసా, స్వప్న, యోగా గురు ప్రసన్నకుమార్ గండికోటకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు అందజేయటమే కాకుండా, అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఇప్పటికే 400 పురస్కారాలు,3000కి పైగా ప్రశంసాపత్రాలు అందుకున్న గండికోటకు ఈ ఉగాది పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఉగాది పురస్కారం అందుకున్న గండికోటను ఎంఈఓ ఎం దిలీప్ కుమార్, పివి రత్నం, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, మిత్రులు అభినందించారు.

# ఆటో ప్రమాదంలో గాయపడ్డ బాధితురాలికి ఆలయ చైర్మన్ ఆర్థికసాయం






పలమనేరు,పెన్ పవర్, మార్చి 23,ఆటో ప్రమాదములో గాయపడ్డ బాధితురాలి వైద్య ఖర్చులకు గంటావూరు శ్రీతిరుపతి గంగమ్మ దేవాలయ చైర్మన్ డాక్టర్ మురుగన్ ఆర్థికసాయం అందించి తమ మానవత్వం చాటుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలు.. మున్సిపల్ పరిధిలోని గంవూవూరుకు చెందిన యువతి రేష్మ జనవరి 31వ తేదీ పలమనేరు పట్టణంలో నుండీ ఆటోలో బయలుదేరి గంటావూరుకు వస్తుండగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో భాదితురాలు రేష్మ మీద ఆటో పడడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికుల సహాయంతో ఆమెను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించి,వీపుకు తీవ్రమైన గాయం ఏర్పడిందని వెంటనే మెరుగైన చికిత్స కోసం చిత్తూరు అపోలో ఆసుపత్రికి తరలించారు. ఈక్రమంలో ఆమె వైద్య ఖర్చులకు లక్షల రూపాయలు అవుతుందని వైద్యులు తెలిపారు.

శ్రీతిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ ఆర్థిక సహాయం

అయితే బాధితురాలి కుటుంభం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఆమె వైద్యఖర్చులకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఈనేపథ్యంలో భాదితురాలి సోదరుడు రోషన్ తమ సోదరి వైద్యానికి సాయం కోరగా,ఇందుకు వెంటనే స్పందించిన గంటావూరు శ్రీతిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ మురుగన్ సోమవారం ఆమెకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఈసందర్భంగా మురుగన్ మాట్లాడుతూ..

సోదరి రేష్మ వైద్యం కోసం తమవంతు ఆర్థిక సహాయంతో బాటు ఆమె కుటుంభానికి ఎటువంటి సహాయం అందించడానికైనా ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో బాధితురాలితో బాటు ఆమె కుటుంబ సభ్యులు మురుగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జలదంకి హిందూ స్మశాన వాటికకు నిధులు కేటాయించండి : జలదంకి ఎంపీటీసీ కే మాధవరావు




కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 23 జలదంకి హిందూ స్మశాన వాటికకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని జలదంకి ఎంపిటిసి కుట్టబోయిన మాధవరావు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే)లో జలదంకి గ్రామ హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (ఇ=హ) ఎన్. విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు యాదవ్ మాట్లాడుతూ జలదంకి చిప్పలేరు వాగు దగ్గర ఉన్న హిందూ స్మశానవాటికకు మౌలిక వసతులు కల్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలియజేశారు. 2017 లో ఆనాటి జిల్లా జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ స్వయంగా జలదంకి గ్రామాన్ని సందర్శించి2.50 ఎకరాలను స్మశాన వాటికకు కేటాయించి త్వరితగతిన శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ, షెడ్డు, బోరు ఆధునిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని మండల అధికారుల సమక్షంలో తెలియజేశారని అన్నారు. అయితే నేటికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కి నిధులు విడుదల చేసిన దాఖలాలు లేవని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హిందూ స్మశానవాటికల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో స్మశాన వాటికలు అభివృద్ధిని అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు పక్కన పెట్టారని విమర్శించారు. వెంటనే జలదంకి హిందూ స్మశాన వాటికకు నిధులు విడుదల చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరడం జరిగిందన్నారు.

# అనారోగ్య బాధితునికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేత
## వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ అధినేత వినయ్ కుమార్ చౌదరి దాతృత్వం



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 23 జలదంకి మండలం రామవరప్పాడు పంచాయితీ ఎస్టీ కాలనీలో అనారోగ్య కారణంగా కీళ్లవాతంతో బాధపడుతున్న తలపల రాజేష్ కు వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ అధినేత వినయ్ కుమార్ చౌదరి సోమవారం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రామవరపాడు పంచాయతీ టీడీపీ నాయకుడు, వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ అధినేత వినయ్ కుమార్ చౌదరి తండ్రి వర్ధినేని మురళి నాయుడు మాట్లాడుతూ తలపల రాజేష్ దయనీయ పరిస్థితిని గమనించి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రామవరపాడు ఎస్టి కాలనీలో రాజేష్ తాత దశదరామయ్య, యాకసిరి మాలకొండయ్యలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు కంచర్ల రామచంద్రయ్య నాయుడు, ఎస్ టి కాలనీ వార్డ్ మెంబర్ తిరువీధుల కవిత, ఆమె భర్త శ్రీనివాసుల సూచనల మేరకు వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సాయం అందించామని అన్నారు. ఇటీవల కాలంలో రామవరపాడు పంచాయతీలో నిరుపేద కుటుంబాలకు, అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికీ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రామవరపాడు పంచాయతీలో అభాగ్యులకు ఆపన హస్తం అందించేందుకు వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. అలాగే పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు వర్ధినేని చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ పంచాయతీలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తమ తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. త్వరలో తాగునీటి సమస్య విషయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు. రామవరప్పాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నాను అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రామవరప్పాడు పంచాయితీలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించేలా పక్కా ప్రణాళికలతో పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు. చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చాలని తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 23. జన సమర్థ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని బుచ్చిరెడ్డిపాలెం మండల రెవెన్యూ అధికారి అంబటి వెంకటేశ్వర్లు కోరారు బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన సోమవారం ప్రారంభించారు దీనివలన కార్యాలయానికి వచ్చే ప్రజలు దాహార్తికి ఇబ్బంది పడకుండా ఉంటారన్నారు అదేవిధంగా మండలంలోని ప్రతి కార్యాలయంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం వలన సిబ్బంది కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా ఇబ్బందులు లేకుండా నీటి సమస్య తీరుతుందని ఆయన సందర్భంగా పేర్కొన్నారు

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్



గూడూరు, పెన్ పవర్, మార్చి,23: మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించిన స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. స్కూల్ ప్రాంగణంలో ఆటలు ఆడుకోవడానికి కావాల్సిన క్రీడా సామగ్రి లేదని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు అవసరమైన క్రీడా వస్తువులను 10 రోజులలోపు స్కూల్‌కు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్థానికులు ఎమ్మెల్యే సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

# మత్స్యకార సమస్యలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్





గూడూరు, పెన్ పవర్, మార్చి,23: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రుల ఆధ్వర్యంలో మత్స్యకారులసమస్యలపై ఉమ్మడినెల్లూరుజిల్లా శాసనసభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. అలాగే ఇటీవల రాష్ట్ర మైనారిటీ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి స్వర్గస్తులైన సందర్భంగా, ఎమ్మెల్యే డాక్టర్‌పాశింసునీల్ కుమార్‌ఆయననుకలిసిపరామర్శించి, సంతాపం తెలిపారు.

# ఇద్దరు దొంగలు అరెస్టు



రాజంపేట (కడప) : పెన్ పవర్, మార్చి, 23: ఫిబ్రవరి 6వ తేదీన మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామంలో పిండిబోయిన మధు కు చెందిన తాళాలు వేసిన ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన ఘటనలో ఇద్దరు దొంగలను రూరల్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు 100 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్ నందు సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా ఇతర కేసుల్లో అరెస్టు అయి నెల్లూరు సబ్ జైలులో రిమాండ్ లో ఉన్న తమిళనాడుకు చెందిన మాబాషా (28), సాయి కుమార్ లను పి.టి వారెంట్ ద్వారా అరెస్టు చేసి విచారించగా నిందితులు నేరం అంగీకరించినట్లు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రైతులకు న్యాయం జరిగేనా?

## మార్కెట్ యార్డులో జరిగిన ఘటనపై విచారణ

## అక్రమాలపై కఠిన చర్యలు: కార్యదర్శి సంజీవ్ కుమార్





పలమనేరు,పెన్ పవర్, మార్చి 23, నియోజకవర్గ పరిధి వి.కోట మార్కెట్ యార్డులో ఇటీవల జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు సమగ్ర విచారణ చేపడుతున్నామని మార్కెట్ సెక్రటరీ సంజీవ కుమార్ తెలిపారు.మార్కెట్‌లో జరుగుతున్న అక్రమాలు,ముఖ్యంగా తూకాల్లో మోసాలు, అధిక కమిషన్ వసూళ్లు మరియు కొంతమంది యాజమానూలు చేస్తున్న అరాచకాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మార్కెట్లో జరిగిన ఘటన నేపథ్యంలో చిత్తూరు ఏ.డి. పరమేశ్వరన్ మరియు మార్కెట్ సెక్రటరీ కలిసి వి.కోట మార్కెట్ యార్డును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇకపై మార్కెట్‌లో పారదర్శకత కోసం ప్రతిరోజు కార్యాలయం వద్ద ధరల పట్టికను ప్రదర్శించడం,మైక్ ద్వారా ధరలను ప్రకటించడం చేపడతామని తెలిపారు.మొన్న జరిగిన ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నామని, అలాగే 10శాతం కమిషన్ అంశంపై కూడా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తూకాల్లో మోసాలు చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని,త్వరలో సంబంధిత శాఖల అధికారులను పిలిపించి తూకాలపై సమగ్ర తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రస్తుతం తనిఖీలు ప్రారంభించినప్పుడు అందరూ ఒకే విధంగా తూకాలు సర్దుబాటు చేసుకున్నారని,అయితే ముందస్తు సమాచారం లేకుండా వచ్చే రోజుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని మార్కెట్ యార్డు సెక్రటరీ సంజీవ కుమార్ తెలిపారు.ఇందులో అధికారులతో బాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,స్థానిక టీడీపి నాయకులు రామచంద్రనాయుడు,రంగనాథ్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రైతులకు న్యాయం జరిగేనా?

వి.కోట వ్యవసాయ మార్కెట్లో జరిగిన సంఘటనపై కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ జిల్లా యంత్రాంగంతో బాటు,మార్కెట్ కమిటీ కార్యదర్శితో బాటు మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజన్న సోమవారం వి.కోటకు చేరుకొని విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఇప్పటికైనా రైతులకు న్యాయం జరగాలని పలువురు కోరుతున్నారు.

రెచ్చిపోయిన మండీ యజమాని అధికార పార్టీ సానుభూతి పరుడే

అయితే రైతుపై రెచ్చిపోయిన మండీ యజమాని అధికార పార్టీకిచెందిన వ్యక్తి కావడంతో అధికారులు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకొంటారో లేదో అని పలువురు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా స్థాయిలో సంచలనం సృష్టించిన ఈ ఘటనపై అధికారులు పారదర్శకంగా విచారణ చేపడతారా లేదా ఉత్తుత్తి విచారణ పేరుతో ఈ వ్యవహారాన్ని నీరుకార్చే విధంగా అటు అధికారులు ఇటు నాయకులు పావులు కదుపుతున్నారా అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి



శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి, 23 : పోరాటాలు, ఉద్యమాలకు వేగుచుక్కగా నిలిచిన భగత్ సింగ్‌ను సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ప్రశంసించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం భగత్ సింగ్, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో భగత్ సింగ్ అజరామరుడిగా నిలిచారని తెలిపారు. కమ్యూనిస్టు విప్లవ స్ఫూర్తితో బ్రిటీష్ పాలకులకు ధైర్యంగా ఎదురొడ్డి, తక్కువ వయస్సులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. భగత్ సింగ్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్న మణి, సమసమాజ స్థాపన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మత్తు పదార్థాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గురునాథం, రాపూరు సుబ్రమణ్యం, ఉస్మాన్ బాషా, కే. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వవ్వేరు ధాన్యం కొనుగోలు పై తనిఖీ





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 23. సోమవారం నాడు (డిస్ట్రిక్ట్ సప్లై ఆఫీసర్) లీలారాణి. శ్రీరామ్ రైస్ ఇండస్ట్రీ వవ్వేరు ధాన్యం కొనుగోలు పై తనిఖీ చేయటం జరిగింది ధాన్యం కొనుగోలు కి సంబంధించి ఏ ఎస్ ఒ పుల్లయ్య సి ఎస్ డి టి జి.మల్లికార్జున. అధికారులు పాల్గొన్నారు

# తిరుచానూరులో భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి

## -- జిల్లా కలెక్టర్ కు అమ్మవారి భక్తుడు మునిరామిరెడ్డి వినతి







తిరుపతి/పెన్ పవర్/,మార్చి 23: తిరుచానూరులో అమలులో ఉన్న పార్కింగ్ వ్యవస్థ కారణంగా స్థానికులు,భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్తానిక అమ్మవారి భక్తుడు,హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మునిరామిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు మరియు హిందూ సంఘాల ప్రతినిధులతో కలిసి మునిరామిరెడ్డి ఈ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి స్పందిస్తూ, తిరుచానూరు పార్కింగ్ సమస్యపై టీటీడీ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ,అధికారులకు ఆదేశాలు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మునిరామిరెడ్డి మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది భక్తులు తిరుచానూరుకు చేరుకుంటారని, వారి ద్వారా టీటీడీ మరియు పంచాయతీకి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ,భక్తులకు,సౌకర్యాలు అవసరమైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం విచారకరమని అన్నారు. టిటిడి స్థలాలైనా,తోలప్ప గార్డెన్,తిరు మాడ వీధులు, 4 నంబర్ గెట్ వద్ద ఉన్న టీటీడీ స్థలంలో పార్కింగ్ చేసినా కూడా, పంచాయతీ టెండర్ దారులు ఫీజు వసూలు చేయడం విడ్డూరం అని,టిటిడి కూడా ఈ విషయం పట్టించుకోవడం లేదని,సరైన పార్కింగ్ స్థలాలు లేక అమ్మవారు ఊరేగే తిరుమాడ వీధులలో,రోడ్లపై నిలిపివేయాల్సి రావడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని తెలిపారు. పెళ్ళిళ్ళ సీజన్ లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాన డిమాండ్లు:

పార్కింగ్ వ్యవస్థపై టీటీడీతో కలిసి సమగ్ర విచారణ చేపట్టాలి

తిరు మాడ వీధులలో పూర్తిగా పార్కింగ్ నిషేధించి,శాశ్వత పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం వెంటనే కల్పించాలి

జిల్లా పరిపాలన ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు, స్థానికులకు ఉపశమనం కల్పించాలని మునిరామిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు,పొన్నా రవి కుమార్,కొత్తూరు గిరీష్,చక్రధర్,సుధాకర్ చౌదరి,బాబు రాజేంద్ర ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో అసాంఘిక కార్యక్రమాలను సహించం

## పలు లాడ్జిలపై పోలీసులు మెరుపు దాడులు సిఐ మురళీకృష్ణ



సూళ్లూరుపేట, పెన్ పవర్, మార్చి 23 తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సహించబోమని సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో తెలియజేశారు. సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ సోమవారం సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో పోలీసులు రెండు టీమ్ లుగా ఏర్పడి పలు లాడ్జిలలో పలువురు విటులను, లాడ్జి యాజమాన్యాన్ని అరెస్టు చేయడం జరిగిందని, వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, సూళ్లూరుపేట,తడ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. తడ సూళ్లూరుపేట పరిసరాలలోని లాడ్జి యాజమాన్యాలు లాడ్జి కు వచ్చే వారి వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని, వారి వద్ద నుండి ఆధార్ కార్డులు తీసుకొని వాళ్లకి రూములు ఇవ్వాలని తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ ముందర పొట్టెమ్మ దేవస్థానం కు సిమెంట్ రోడ్ ...భక్తుల హర్షం





కావలి రూరల్ పెన్ పవర్, మార్చి, 23:కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయతీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ముందర పొట్టెమ్మ దేవస్థానంనకు అన్నగారిపాలెం - తుమ్మలపెంట రోడ్ నుండి ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్ నిర్మాణం ఎట్టకేలకు మోక్షం లభించింది.గతం లో 2018-2019 లో 20 లక్షల వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మరియు ఎస్ ఎఫ్ డి సి నిధులు 70- 30 నిధులతో గతంలో ఓ కాంట్రాక్టర్ పనిని ప్రారంభించడం జరిగింది.ఎన్నికల కోడ్ రావడంతో రోడ్ నిర్మాణం ఆగిపోయింది. ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి సి సి రోడ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మరో కాంట్రాక్టర్ కు పని అప్పగించడం జరిగింది. మొదటి కాంట్రాక్టర్ జి ఎస్ పి లెవెల్ బిల్లు చేయకుండా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. శ్రీ శ్రీ శ్రీ ముందర పొట్టెమ్మ దేవస్థానం నకు సి సి రోడ్ నిర్మాణం జరుగుతుండడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తమిళ జాలర్ల వివాదం,ధాన్య సేకరణ సమస్యలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష





నెల్లూరు పెన్ పవర్ మార్చి 23. ధాన్యం రవాణా మరియు రైతులకు గోనె సంచుల సరఫరాలో జాప్యాన్ని నివారించాలి.ఆంధ్ర తీర ప్రాంతం వైపు తమిళ జాలర్ల అక్రమ చొరబాట్లు నియంత్రించాలి.ఆంధ్ర మరియు తమిళనాడు జాలర్ల మధ్య తరచూ తలెత్తుతున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె తమిళ జాలర్లు అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతం వైపునకు చొరబడటం వల్ల స్థానిక జాలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ చొరబాట్లను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అనంతరం కోవూరు నియోజకవర్గంలో ధాన్య సేకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు మంత్రి ఆనం రామనారాయణ దృష్టికి తెచ్చారు. రైతులకు సకాలంలో గోనె సంచులు అందడం లేదని రవాణా సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె వివరించారు.జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన సౌకర్యాలను కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతాంగం ఎదుర్కొంటున్న తేమ శాతం సమస్యను పరిష్కరించి రైతులకు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర కల్పించడంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాంభవి సహిత స్వయంభూలింగేశ్వర స్వామి కి పూజలు

నెల్లూరు రూరల్ (విడవలూరు) పెన్ పవర్, మార్చి, 23:శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెం వెలగాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సహిత స్వయంభూలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరించడంలో స్వామికి భక్తులు దర్శించుకుని వాళ్ళు మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో విడవలూరు మండలం విడవలూరు గ్రామానికి చెందిన జంపాని విజయలక్ష్మి జంపాని కీర్తిక జంపాని ప్రీతి జంపాని అఖిల కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

